సంపుటి :02 సంచిక :122 పేజీలు :04
వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com
Voice of the people

గురువారం 03, జూలై 2025

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



- బల్దియా కమిషనర్, రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్
- బూత్ లెవెల్ అధికారులకు జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమం

03

## నాణ్యమైన విద్యా బోధనకు కృషి చేయాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక సందర్శన

# తాకట్టు.. కనికట్టు !



**పరకాల ప్రాంతంలో జోరుగా వడ్డీ వ్యాపారం**

- రైతులు, సాధారణ ప్రజల నుంచి బంగారం తాకట్టుపెట్టుకుని రుణాలు
- ఏడాది తర్వాత అసలుకు వడ్డీ కలిపి.. మళ్లీ దానిపై వడ్డీ వసూలు

02

- మామూలు వడ్డీకి.. చక్రవడ్డీ కలిపి వసూలు చేస్తున్న వైనం..
- ఉత్తరాది నుంచి ఇక్కడ స్థిరపడిన వారి ఆగడాలివి..
- వారికి లైసెన్స్ లేదు.. బాధితుల బంగారానికి సెక్యూరిటీ లేదు..
- ఇంత జరుగుతున్నా.. కదలిక లేకుండా యంత్రాంగం

“ మొగుళ్లపల్లికి చెందిన ఓ వ్యక్తి పిల్లల స్కూలు ఫీజులు చెల్లించేందుకు, బుక్స్, యూనిఫాం కొనుగోలు చేసేందుకు డబ్బులేక వడ్డీ వ్యాపారిని ఆశ్రయించాడు. తన భార్య పుస్తెలు తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడు. డబ్బు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారి ఆ బంగారాన్ని అమ్మేసుకున్నాడు. బాధితుడు అనధికారికంగా అప్పు తీసుకోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియకగా మిన్నకున్నాడు.

**ఇలా.. పరకాల పట్టణం, మండలంతో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన రైతులు మోసపోతూనే ఉన్నారు. వడ్డీవ్యాపారులు తమ పబ్బం గడుపుకొంటూనే ఉన్నారు. అయినప్పటికీ యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేదు.**

**అక్షరదర్బార్, పరకాల :** రేగొండకు చెందిన ఓ రైతు మూడేళ్ల క్రితం ప్రముఖ బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్నాడు. అప్పుడు సాగు చేసిన రెండు సీజన్ల పంటలు దెబ్బతినడంతో పంట చేతికి రాలేదు. రైతు రుణం చెల్లించలేదు. తర్వాతి సీజన్ ప్రారంభమైన తర్వాత.. బ్యాంకర్లు అతడికి తిరిగి పంట రుణం ఇవ్వలేదు. గత్యంతరం లేని స్థితిలో ఆ రైతు చివరకు వడ్డీ వ్యాపారిని ఆశ్రయించాడు. ఏడాది తర్వాత వడ్డీ వ్యాపారి అసలుకు వడ్డీ కలిపి అప్పు తీర్చాలని చెప్పడంతో రైతు కంగుతిన్నాడు. 18 నెలలలోపు అప్పు చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారి బంగారం అమ్మేసుకున్నాడు. రైతు బోరుమన్నాడు.

## ముదిరిన వర్గపోరు



**మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు**

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో రాజుకున్న వర్గపోరు తాజాగా హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

- అక్షరదర్బార్, హైదరాబాద్

- జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్ కు నివేదిక
- మంత్రిగా తాను తప్పు చేయలేదన్న మంత్రి సురేఖ
- వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన మురళి
- కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు
- వరంగల్ కాంగ్రెస్ లో చర్చనీయాంశమైన వరస ఘటనలు

05

## 'స్థానిక' పోరుకు సన్నద్ధం

- శుక్రవారంహైదరాబాద్‌కు ఖర్గే
- ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సభ
- పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నేతలకు దిశానిర్దేశం
- సంస్థాగత సమస్యలు, విభేదాలకు పరిష్కారం చూపే అవకాశం
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన పార్టీ శ్రేణులు

02

## 'నేను ఫైర్ బ్రాండ్'

- చొక్కా గుండీలు విప్పి, బూతులు మాట్లాడటం కాదు..
- సిద్ధాంతాలపై నిలబడి పోరాడటమే అసలైన ఫైర్ బ్రాండ్ లక్షణం
- బీజేపీ కొత్త అధ్యక్షుడు రామచందర్ రావు



## స్థానిక ఎన్నికలపై ఖర్గేకు కవిత సంచలన లేఖ

03

42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు వద్దు!





# స్థానిక పోరుకు సన్నద్ధం

- శుక్రవారం హైదరాబాద్ కు ఖర్గే
- ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సభ
- దిశానిర్దేశం
- సంస్థాగత సమస్యలు, విభేదాలకు పరిష్కారం చూపే అవకాశం
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన పార్టీ శ్రేణులు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాద్‌కు విచ్చేయను న్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. అంతకుముందు ఉదయం గాంధీ భవన్‌లో ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. తర్వాత టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు. పార్టీ తెలంగాణ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షురాలు మీనాక్షి నటరా జన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పార్టీ కార్యద ర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కానున్నారు. ఖర్గే ఈ సమావే శంలో లోక్‌సభ ఎన్నికల ఫ లితాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విశ్లేషణ చేయనున్నారు. ప్రభుత్వ పాలనాతీరును, ప్రజా స్పందనను సమీక్షించనున్నారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారంపైనా చర్చించనున్నారు. పార్టీకి ఎదుర వుతున్న సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చ జరగ నుంది. వీటన్నింటిపైనా ఖర్గే దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. అలాగే పార్టీలో విభేదాలకు పరిష్కారం చూపను న్నారు. నేతల్లో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందించేలా సూచనలు చేస్తారు.

## సాయంత్రం ఎల్బీ స్టేడియం సభకు..

కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను పటిష్టం చేసే కార్యక్రమాల్లో భాగంగా ఖర్గే తొలిసారిగా మన రాష్ట్రం వస్తున్నారు. స్థాయి నాయకత్వాన్ని నేరుగా కలవనున్నారు. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి సభ నిర్వ హించలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లా, బ్లాక్, గ్రామ అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా ఖర్గే నేరుగా కల వనున్నారు. ఖర్గే సంస్థాగత లోపాలను సరిదిద్దేలా మార్గని ర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ అధ్యక్షుడు సూచనలు ఇవ్వనున్నారు. మరోవైపు పార్టీ శ్రేణులు సభకు భారీగా జనం తరలివచ్చేందుకు సమీకరణ చేస్తున్నారు.



అక్షర దర్బార్ Voice of the people

# తాకట్టు.. కనికట్టు !



- పరకాల ప్రాంతంలో జోరుగా వడ్డీ వ్యాపారం
- రైతులు, సాధారణ ప్రజల నుంచి బంగారం తాకట్టుపెట్టుకుని రుణాలు
- ఏడాది తర్వాత అసలుకు వడ్డీ కలిపి.. మళ్లీ దానిపై వడ్డీ వసూలు
- మామూలు వడ్డీకి.. చక్రవడ్డీ కలిపి వసూలు చేస్తున్న వైనం..
- ఉత్తరాది నుంచి ఇక్కడ స్థిరపడిన వారి ఆగడాలివి..
- వారికి లైసెన్స్ లేదు.. బాధితుల బంగారానికి సెక్యూరిటీ లేదు..
- ఇంత జరుగుతున్నా.. కదలిక లేకుండా యంత్రాంగం

అక్షరదర్బార్, పరకాల : రేగొండకు చెందిన ఓ రైతు మూడేళ్ల క్రితం ప్రముఖ బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకు న్నాడు. అప్పుడు సాగు చేసిన రెండు సీజన్ల పంటలు దెబ్బతినడంతో పంట చేతికి రాలేదు. రైతు రుణం చెల్లిం చలేదు. తర్వాతి సీజన్ ప్రారంభమైన తర్వాత.. బ్యాంకర్లు అతడికి తిరిగి పంట రుణం ఇవ్వలేదు. గత్యంతరం లేని స్థితిలో ఆ రైతు చివరకు వడ్డీ వ్యాపారిని ఆశ్రయించాడు. ఏడాది తర్వాత వడ్డీ వ్యాపారి అసలుకు వడ్డీ కలిపి అప్పు తీర్చాలని చెప్పడంతో రైతు కంగుతిన్నాడు. 18 నెలలలోపు అప్పు చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారి బంగారం అమ్మేసు కున్నాడు. రైతు బోరుమన్నాడు.
మొగుళ్లపల్లికి చెందిన ఓ వ్యక్తి పిల్లల స్కూలు ఫీజులు చెల్లించేందుకు, బుక్స్, యూనిఫాం కొనుగోలు చేసేందుకు డబ్బులేక వడ్డీ వ్యాపారిని ఆశ్రయించాడు. తన భార్య పుస్తెలు తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడు. డబ్బు సకాలంలో చెల్లించకపోవడంతో వడ్డీ వ్యాపారి ఆ బంగారాన్ని అమ్మేసుకున్నాడు. బాధితుడు అనధికారి కంగా అప్పు తీసుకోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియకగా మిన్నకున్నాడు.
ఇలా.. పరకాల పట్టణం, మండలంతో పాటు చుట్టుప క్కల మండలాలకు చెందిన రైతులు మోసపోతూనే ఉన్నారు. వడ్డీవ్యాపారులు తమ పబ్బం గడుపుకొం టూనే ఉన్నారు. అయినప్పటికీ యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేదు.
వానకాలం సీజన్ వచ్చేసింది. రైతులంతా పొలం పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. పెట్టుబడులు సమకూర్చు కునేందుకు వడ్డీ వ్యాపారులు, బ్యాంకుల చుట్టూ తిరుగు తున్నారు. పెద్ద కమతాల రైతులకు సరిపడినన్ని భూములు ఉంటాయి.. కాబట్టి, వారికి బ్యాంకు రుణం సులభంగా లభిస్తుంది. కానీ, చిన్న కమతాల రైతులు ప్రతీ సీజన్‌కూ పెట్టుబడి వెతుక్కోవాల్సిందే. ఒక సారి బ్యాంకు రుణం తీసుకున్న తర్వాత, తిరిగి పంట చేతికి రాకపోతే, ఆ రుణం తీర్చడం రైతులకు కష్టతరమవు తుంది. సమయానికి వారు రుణం కట్టలేకపోతే, ఇక వారికి బ్యాంకు రుణం రాదు. ఇక రైతులకు వడ్డీ వ్యాపారులే దిక్కు. సీజన్ అదను దాటితే మొదటికే మోసం వస్తుందనే భయంతో రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి సొమ్ము తీసుకుంటున్నారు. రైతుల అవసరాన్ని గుర్తించి, వడ్డీ వ్యాపారులు వడ్డీపై వడ్డీ వసూలు చేస్తున్నారు. చక్రవడ్డీ వసూలు చేస్తున్నారు. మరోవైపు స్కూళ్లు కూడా తెరవడంతో తల్లిదండ్రులు పిల్లల ఫీజులు, ఖర్చులకు డబ్బులేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

## - దందా ఇలా..

పరకాల పట్టణంతోపాటు చుట్టుపక్కల మండలాలైన శాయంపేట, రేగొండ, మొగుళ్లపల్లి, నడికూడ నుంచి వందలాది మంది రైతులు ప్రస్తుతం పెట్టుబడి సాయం కోసం పరకాల వస్తున్నారు. తమ వద్ద ఉన్న బంగారాన్ని వడ్డీ వ్యాపారులకు తాకట్టు పెడుతున్నారు. బంగారం విలువను బట్టి సదరు వడ్డీ వ్యాపారి విలువ తక్కువగా కట్టి రైతులకు సొమ్ము చేస్తున్నారు. 18 నెలలలోపు తీసుకున్న సొమ్ము తిరిగి చెల్లించకపోతే, ఆ బంగారాన్ని అమ్మేస్తామని విధిగా చెప్తున్నారు.

## - దోపిడీ ఇలా..

ఉదాహరణకు రైతు ఒక వడ్డీ వ్యాపారి వద్ద రూ.లక్ష సొమ్ము తీసుకున్నాడంటే.. అది సంవత్సరం తిరిగే సరికి అది రూ.1.30 లక్షలు అవుతుంది. అప్పుడు కూడా అ ప్పు చెల్లించకుంటే.. అసలుకు వడ్డీ కూడా కలిపి వడ్డీ వ్యాపారులు మళ్లీ వడ్డీ వేస్తున్నారు. అలా వడ్డీలు పెరిగి పెరిగి రైతు చివరకు తాకట్టు బంగారాన్ని విడింపించు కోలేని పరిస్థితి ఏర్పడుతున్నది. చేసేదేం లేక కొందరు రైతులు బంగారాన్ని వదిలేసుకుంటున్నారు.

## - ఉత్తరాది నుంచి మాఫియా..

పరకాల ప్రాంతంలో వడ్డీ వ్యాపారం నిర్వహించే వారిలో మెజార్టీ వ్యాపారులు ఉత్తర భారతం నుంచి వచ్చిన వారే. వారంతా వేర్వేరు వ్యాపారాల పేరుతో పర కాలకు వచ్చి దుకాణాలు తెరిచారు. రైతులు బంగారాన్ని తాకట్టు పెడుతున్న సమయంలో వారికి ఎలాంటి సెక్యూరిటీ ఇవ్వడం లేదు. రైతులు మాత్రం గత్యంతరం లేని పరిస్థితుల్లో బంగారాన్ని తాకట్టు పెడు తున్నారు. మొత్తానికి వడ్డీ వ్యాపారుల దుకాణాలు ఎప్పుడు మూతపడతాయో.. ఎప్పుడు మళ్లీ తెరుస్తారో కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. పరకాల పట్టణంలో ఈ వడ్డీవ్యాపారులంతా సిండికేట్‌గా ఏర్పడి దందా కొనసాగిస్తున్నారు.

## - ఫిర్యాదుకు భయపడి..

రైతులు తమ అవసరాలకు బంగారాన్నైతే తాకట్టు పెడు తున్నారు కానీ.. తిరిగి వాటిని విడిపించుకోవడం వారికి పెద్ద ప్రహసనంగా మారింది. వడ్డీ వ్యాపారులు అసలుకు అప్పటివరకు పేరుకుపోయిన వడ్డీని కలిపి.. వాటిపై మళ్లీ వడ్డీ వసూలు చేస్తుండటంతో బంగారాన్ని విడిపించుకోవడం రైతులకు తలకు మించిన భారంగా మారింది. ఇంత జరుగుతున్నా రైతులు.. 'ఫలానా రైతు ఇంట్లో నుంచి భార్య పుస్తెలు తాకట్టు పెట్టాడు. బిడ్డ గాజులు ఫణంగా పెట్టాడు'.. లేదా 'డబ్బు గతిలేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నాడు. బ్యాంకు రుణం ఎగ్గొట్ట డంతోనే అతడికి రుణం రాలేదు' అని మాటలు పడాల్సి వస్తుందనే భయంతో పోలీసులను ఆశ్రయించడం లేదు.

## - నిఘా ఏమైంది..

అమాయకులైన రైతులను మోసం చేసి పబ్బం గడుపు కొంటున్న వడ్డీ వ్యాపారుల పనిపట్టే వారు లేకపోవ డంతో వారి ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వారి అరాచకాలకు పదుల సంఖ్యలో రైతులు మోసపో తున్నారు. ఆలి, ఆడబిడ్డలకు సంబంధించిన విలువైన ఆభరణాలను కోల్పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేదు. వ్యాపారం పేరిట దుకాణాలు తెరిచి, వడ్డీ వ్యాపారం నడిపిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకునేవారే లేరు. ఇప్పటికైనా యంత్రాంగం కళ్లు తెరిచి వడ్డీ వ్యాపారుల పనిపట్టాలని, బంగారం కోల్పోయిన వారికి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.




# మార్కెట్ కార్యదర్శిపై దాడి పట్ల నిరసన

అక్షరదర్బార్, వరంగల్: మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్‌పై అక్కడి కమిటీ వైస్‌చైర్మన్ పి విజ యకుమార్ దాడి చేయడం అమానుషమని టీఎన్జీవోస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి జి రాజేందర్ అన్నారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ భాస్కర్ పై దాడిని నిరసిస్తూ రాష్ట్ర ఏఎంసీల ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరమ్ ప్రెసిడెంట్ చిలుక నరసింహారెడ్డి, సెక్రెటరీ ముకురాల పిలుపు మేరకు గురువారం భోజన విరామ సమయంలో వరంగల్ మార్కెట్ ప్రధాన కార్యాలయం ముందు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మార్కెటింగ్ శాఖ ఉన్నత అధికారులు వైస్ చైర్మన్ అమర్యాదపు ప్రవర్తనకు కఠినమైన చర్యలు తీసుకోవాలని, పదవి నుంచి తొల గించడానికి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ ఉద్యోగుల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్య క్రమంలో గ్రేడ్ 2 కార్యదర్శులు ఎస్ రాము, డి అంజిత్ రావు, ఉద్యోగులు నర్సింగరావు, నర్సింహా, మురళి, గంగాధర్, సాగర్, స్వప్న, శ్రీకాంత్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.



# బాధ్యతగా విధులు నిర్వహించాలి

అక్షరదర్బార్, వరంగల్బూత్ లెవెల్ అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని బల్దియా కమిషనర్, రిటర్నింగ్ అధికారి చాహత్ బాజ్ పాయ్ సూచించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఎల్ఓలకు జాతీయ శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని పరి శీలించి 18 ఏళ్ల నిండిన వారు, చనిపోయినవారి వివరాలు నమోదు చేయాలని, తప్పులేని ఓటర్ల జాబితా తయారు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ఎన్నికల డీటీ సుబాన్, శిక్షకులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికలపై ఖర్గేకు
# కవిత సంచలన లేఖ
### 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు వద్దు!

అక్షర దర్బార్, హైదరాబాద్, జూలై 3: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సంచలన లేఖ రాశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని ఆమె ఈ లేఖలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై గతంలో ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, అయితే ఇంతవరకు ఆయన స్పందించలేదని కవిత తన లేఖలో గుర్తుచేసినట్లు సమాచారం. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకోవాలని ఆమె ఖర్గేను కోరారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని కవిత ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించకపోతే తీవ్ర ప్రజాందోళన తప్పదని ఆమె హెచ్చరించినట్లు సమాచారం. తెలంగాణలో స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి కీలకంగా మారింది. ఈ లేఖ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



# స్కూళ్ల అభ్యాస నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి
### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



అక్షర దర్బార్, మహబూబాబాద్: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బ్రాహ్మణపల్లి, కొమ్ముగూడెం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల మెరుగుదలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కలసి పనిచేయాలని సూచించారు. పాఠశాలల్లో హాజరు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి చైతన్యం పెంపొందించాలని చెప్పారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాధికారి డా. రవీందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.





# బుగులోని జాతర పై చిన్నచూపేలా?

- అభివృద్ధికి నోచుకోని బుగులోని వెంకన్న
- ఆపద మొక్కుల వాడిని ఆదుకునే నాథుడే లేడు
- ఎమ్మెల్యే తీరుపై గ్రామ ప్రజల అసహనం

అక్షర దర్బార్,రేగొండ: 800 యేండ్ల చరిత్ర కలిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచింది.మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో పచ్చని ప్రకృతి నడుమ కొండలపై వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామికే ఆపద వచ్చి పడింది.ఎంత మంది నాయకులు వచ్చిన ఎన్ని ప్రభుత్వాలు పోయిన, ఎమ్మెల్యేలు మారిన జాతర పై మాత్రం చిన్న చూపు మారడం లేదు.ఎలక్షన్లు వస్తే గుర్తుకు వచ్చే బుగులోని వెంకన్న గెలిచాక మాత్రం వారి చూపుకు కానరాడు. కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారమై బుగులోని కొండలో వెలసిన శ్రీ బుగులోనీ వెంకటేశ్వర స్వామి వారి జాతర ప్రతి యేటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమి కి 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది.జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాక రాష్ట్ర నలుమూల నుండి లక్షలాది మంది భక్తులు పోటెత్తి వస్తారు.పచ్చని అడవి,కొండలు,గండ దీపం,గుహలో శివాలయం,ఏనుగు బండ్లు,గుర్రపు బండ్లు,స్థంభం చెట్టు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఇక్కడి స్వామి వారు భక్తుల గుబులు(భయాన్ని) పోగెట్టే బుగులు వెంకన్న గా ప్రసిద్ధి చెందారు.ఇంతటి మహనీయమైన ప్రసిద్ధ పుణ్య క్షేత్రానికి మాత్రం అభివృద్దే ఆటంకంగా మారింది.

### పాలకులు మారినా.. తీరు మారలే..

భూపాలపల్లి నియోజకవర్గానికి ఎంత మంది ఎమ్మెల్యేలు వచ్చిన జాతర పై దృష్టి సారించలేదు.చేసిన అభివృద్ధి, చెప్పుకోదగ్గ పనులు ఏ మాత్రం లేవు.పోటీ చేసే సభ్యులు మాత్రం ఎలక్షన్ సమయంలో నామినేషన్ పత్రాలతో కొండ పైకి ఎక్కి స్వామివారికి మొదటి పూజ చేసి ఎమ్మెల్యేగా గెలిపించాలంటు దొంగ మొక్కులు మొక్కుతారు.గెలిస్తే జాతరలో ఆ పని చేస్తా ఈ పని చేస్తా అంటూ గ్రామ ప్రజలకు మాయమాటలతో మభ్య పెట్టీ ఓట్లు దండుకుంటారు.ఎమ్మెల్యేగా సీటు ఎక్కగానే జాతర అభివృద్ధిపై ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఇటు పాపాన చూసే నాథుడే ఉండడు.గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### శిలాఫలకాలకే పరిమితమైన సుమారు రూ.3 కోట్ల రోడ్డు పనులు

గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలిచాక తిరుమలగిరి,పాండవుల గుట్ట,జగ్గయ్యపేట,జూబ్లీనగర్ గ్రామాల నుండి బుగులోని జాతర వరకు సుమారు రూ.3 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన చేసి సంవత్సర కాలం నడుస్తున్న రోడ్డు పనులు ప్రారంభం కాలేదు.కానీ చుట్టుపక్కల గ్రామాల్లో ఏ మీటింగ్ జరిగిన బుగులోని జాతరను అభివృద్ధి చేశానంటూ చెప్పడం తప్ప పనులపై దృష్టి సారించడం లేదు.భక్తులు కొండపై నుండి సులువుగా దిగడానికి దిగుడు మెట్లు కట్టిస్తానని హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్న పనులకు శ్రీకారం చుట్టలేదు.

### గుడి నిర్మాణాలకు ముహూర్తం ఎప్పుడో

గత ప్రభుత్వ హయాంలో జాతర ప్రాంగణంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆండాలమ్మ అలివేలు మంగ, శివాలయం ల గుడి నిర్మాణ లకు రూ.53 లక్షలతో ప్రారంభ పనులు చేపట్టారు.అందుకోసం జాతరలో ఆలయాల నిర్మాణాలకు కందకాలు తవ్వి నాయకులు, గ్రామస్తులతో కలిసి వేద పండితులతో ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపట్టారు. కానీ నిర్మాణాల పనులు కందకాలతోనే ముగిసిపోయాయి. ఆలయ నిర్మాణం కోసం రూ.10 లక్షలు కంట్రిబ్యూషన్ కట్టి పదేళ్లు గడిచిన పనులు మాత్రం అటకెక్కాయి.

### నాయకులు జాతర పై దృష్టి సారించాలి

**సురుగూరు శ్రీనివాస్ రెడ్డి,తిరుమలగిరి వాసి**



బుగులోని జాతర పై నాయకులకు చిన్న చూపు ఎందుకు.స్వయంభు గా వెలిసి ఎన్నో యేండ్ల చరిత్ర కలిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరను అభివృద్ధి చేయాలి.ఎంత మంది ఎమ్మెల్యేలు వచ్చిన చేసిందేమీ లేదు.అప్పటి స్పీకర్ మధుసూదనాచారి హయాంలో జాతరకు రోడ్డు పనులు, కొండపైకి భక్తులు ఎక్కే విధంగా రైలింగ్,మెట్లు, స్తంభం చెట్టు చుట్టూ వాహనాలు తిరిగే విధంగా బీటీ రోడ్డు వేశారు.మళ్ళీ పదేళ్లు గడిచిన ఒక్క అభివృద్ధి కూడా లేదు.ఈ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అయినా జాతరను అభివృద్ధి చేస్తే మా గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

# అనుమతి లేని బయోమందులు సీజ్
### శాయంపేట ఫర్టిలైజర్ షాపుపై ఆకస్మిక తనిఖీ

అక్షర దర్బార్, శాయంపేట: నేరేడుపల్లి గ్రామంలోని మురళీకృష్ణ ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాపుకు మండల వ్యవసాయ శాఖాధికారి గంగాజమున ఆధ్వర్యంలో ఎస్సై పరమేశ్వర్తో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ తనిఖీలో అనుమతులు లేని వివిధ కంపెనీల బయోమందులు బయటపడ్డాయి. మొత్తం ₹19,410 విలువ గల స్టాక్‌ను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. ఇకపై ఎలాంటి నిషేధిత, అనుమతి లేని మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# పంటల బీమా అమలు చేసి రైతులను రక్షించాలి
### ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చిన వరికేల కిషన్ రావు



అక్షర దర్బార్, పరకాల: రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ పంటల బీమా అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన రైతులతో కలిసి పరకాల ఆర్డీఓ కె. నారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే రైతులు అప్పులు తీర్చలేక, కౌలు చెల్లించలేక, తదుపరి పంటలకు పెట్టుబడులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,” అని చెప్పారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రాష్ట్రం చేరి పంటల బీమాను అమలు చేసి రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, రవీందర్, రఘు కానూరు, వీరస్వామి పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నీరుగార్చుతున్న రేవంత్ సర్కార్
### జాగృతి నేత శ్రీకాంత్ గౌడ్
### ఎమ్మెల్సీ కవితతో రాష్ట్ర సమస్యలపై చర్చ



ఇనుగుర్తి, అక్షరదర్బార్: రాష్ట్రంలో విద్యావ్యవస్థ తీవ్రంగా దిగజారిందని, దళిత–బహుజన విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు డా. నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, పరకాల గురుకులంలో ఏక శ్రీవాణి ఆత్మహత్య, పెండింగ్ స్కాలర్షిప్స్, రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం, అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్స్ ఆపివేయడం వంటి సమస్యలపై చర్చించారు. గురుకులాల్లో నాసిరకం భోజనం వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యా రంగ సమస్యలపై జాగృతి తరపున కార్యాచరణ చేయాలని ఎమ్మెల్సీకి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కవిత, రైల్ రోకో తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ పాలనను ఎదుర్కొనేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో రైతుకు దండగే: ధర్మారెడ్డి

## పోలీసు పహారాలో ఎరువుల పంపిణీపై ఆగ్రహం



అక్షర దర్బార్, పరకాల: రైతు సంక్షేమం పక్కన పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన సాగిస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. "పోలీసుల పహారాలో ఎరువులు పంచే పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. రైతుభరోసా సాయం రెండు సార్లు ఎగ్గొట్టారు. రైతుభీమా, రుణమాఫీ, బోనస్ అన్నీ వాయిదాలు. కన్నీరు తుడిచే ప్రభుత్వం లేదు," అని ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో విత్తనాలు, ఎరువులు సకాలంలో వచ్చేవని, రైతు కుటుంబాలకు భరోసా ఉండేదని గుర్తుచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరైన సాయం చేయకపోతే, ప్రజలు గుణపాఠం చెప్పకుండా ఉండరని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.మల్లారెడ్డిపల్లె, రాజీపేట పాఠశాలలను పరిశీలించిన ఆయన, ఒక్క గది వల్ల విద్యార్థులు చదువు నుండి దూరమవుతున్నారని తెలిపారు. "వెంటనే తరగతిగదులు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి. లేకపోతే విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ఉద్యమాలు చేస్తుంది," అని హెచ్చరించారు.ఈ కార్య



క్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, కార్యదర్శి కోగీల సాయి తేజ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు గమనిస్తున్నారు

- బీఆర్ ఎస్ పదేళ్ల అభివృద్ధి, కాంగ్రెస్ పద్దెనిమిది నెలల కృషిని..
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



అక్షర దర్బార్, నర్సంపేట/ నల్లబెల్లి: గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పద్దెనిమిది నెలల్లో చేస్తున్న కృషిని ప్రజలు సాక్షిగా గమనిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి మండలాల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం తన ప్రధాన బాధ్యత అని తెలిపారు. మహేశ్వరం–కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద రూ.3 కోట్ల 20 లక్షల వ్యయంతో వంతెన, గురిజాల నుంచి కోనాపురం వరకు రూ.3 కోట్ల 10 లక్షల బీటీ రోడ్డు, ఎన్‌హెచ్ 365 నుంచి అడ్డబాట తండా వరకు రూ.1 కోట్ల బీటీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డులో చింతగడ్డ తండాకు రూ.60 లక్షల బీటీ రోడ్డు, ఎన్‌హెచ్ 365 నుంచి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక స్థితిని క్రమంగా మెరుగ్గా చేస్తూ, నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకొస్తాంమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈఈ ఇజ్జగిరి, డీఈ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రజినీకాంత్ పాల్గొన్నారు.

### బీటీ రోడ్లతో తీరనున్న ఇబ్బందులు

ప్రజల ప్రయాణ ఇబ్బందులు తీరడానికి బీటీ రోడ్లు ప్రధానంగా దోహదపడతాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. గురువారం నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇటికాలపల్లి ఎన్‌హెచ్365 రోడ్ నుంచి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల వ్యయంతో, అలాగే రుద్రగూడెం నుంచి గుండ్లపహాడ్ via గాంధీనగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ల పనులను ప్రారంభించారు. "ఈ రోడ్లు, వంతెనలతో గ్రామాల ప్రజలకు రాకపోకల్లో ఉండే సమస్యలు తొలగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ ఇజ్జగిరి, డీఈ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రజినీకాంత్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కలుపు మందులను స్వాధీనం చేసుకున్న వ్యవసాయాధికారులు (ఫైల్)

# దగా.. దగా..

- రైతును దగా చేస్తున్న ఫర్టిలైజర్ షాపులు
- నిషేధిత కలుపుమందుల విక్రయం...
- కాలం చెల్లిన ఔషధాల దందా

అక్షర దర్బార్, నర్సంపేట: రైతు రాజ్యం, రైతే సర్వస్వం అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే నాయకులు, పాలకులు చెప్పిన మాటలకు భిన్నంగా పంటకే కాదు, రైతు భవిష్యత్తుకే పునాది దెబ్బతీసే విధంగా ఫర్టిలైజర్ షాపులు యధేచ్ఛగా దోపిడి చేస్తుండటం సంచలనంగా మారింది.నర్సంపేట డివిజన్‌లో ఇటీవల పోలీస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సడెన్ గా దాడులు జరిపి, ఒకే షాపులో రూ.15 లక్షల విలువ చేసే కాలం చెల్లిన కలుపుమందులు, నిషేధిత రసాయనాలు సీజ్ చేసిన ఘటన పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో తేలుస్తోంది.

### నిషేధిత కలుపుమందుల దందా

భూమిని సర్వనాశనం చేసే నిషేధిత కలుపుమందులు దుకాణాల షెల్ఫుల్లో ఎరువులతోపాటు అలానే నిల్వ ఉంటున్నాయి. వీటిని తక్కువ ధరకు ఇచ్చి రైతులకు పంచి భూమి సారాన్ని ఎరగకుండా చేస్తున్నారు. ఎస్సెన్షియల్ కమెడిటీ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతులను ఆర్థికంగా, మానసికంగా కుంగదీస్తున్నారు.

### అమాయక రైతులకు చుక్కలు

కష్టపడి పంటను కాపాడే రైతు, అప్పులు చేసి కల్తీ లేదా నిషేధిత మందులు కొని, చివరికి ఆ పంట నష్టపోయి కన్నీరు మున్నీరవుతున్నాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కూడా రాకుండా దళారుల గుంపు కబళిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై వ్యవసాయశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు కఠినంగా విమర్శిస్తున్నారు. కాలం చెల్లిన మందులు విక్రయించడం, నిషేధిత పదార్థాలు నిల్వ ఉంచడం లాంటి అంశాలపై పటిష్టంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని రైతు సంఘాలు కోరుతున్నాయి.

### "రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు"

రైతు శ్రమను, భూసారాన్ని కాపాడటమే ధ్యేయంగా వ్యవసాయ శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖ సమన్వయంతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటే తప్ప ఈ దందా ఆగదని మేధావులు హెచ్చరిస్తున్నారు. "రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు" అనే నానుడి సార్థకమవకుండా చూడాలని పల్లె జనం కోరుకుంటున్నారు.

# ఓపెన్ స్కూల్ వరం

చిట్యాల, అక్షర దర్బార్: ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాలతో చదువును మధ్యలో నిలిపివేసిన వయోజనులకు ఓపెన్ స్కూల్ గొప్ప అవకాశమని మండల విద్యాశాఖ అధికారి కొడపక రఘుపతి తెలిపారు. చిట్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్, ఇంటర్ చదివి విద్యను కొనసాగించి జీవితంలో రాణించవచ్చు," అన్నారు. ఓపెన్ టెన్త్ కోసం టీసీ, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రం (ఉంటే), ఓపెన్ ఇంటర్ కోసం పదవ తరగతి మెమో, ఆధార్, ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రంతో నిర్ణీత ఫీజు చెల్లించి రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 88970 57622 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

# విద్యుత్ ప్రమాదంలో యువకుడికి గాయాలు

- ప్రమాదమా..? లేక కుట్రా..?
- విచారణలో అధికారులు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తూ కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్న జనే అనిల్ అలియాస్ అంజి (35) తీవ్ర విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. గురువారం ఉదయం 11కేవీ విద్యుత్ లైన్‌పై మరమ్మత్తులు చేస్తున్న అనిల్, పైనున్న 33కేవీ విద్యుత్ తీగలు తగలడంతో కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని అంబులెన్స్‌లో వరంగల్ లోని ప్రైవేటు దవాఖానాకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామస్తుల వివరాల ప్రకారం..



అనిల్ గత కొంతకాలంగా మొట్లపల్లి సబ్‌స్టేషన్లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే ప్రమాదం జరిగిన స్థలంలో 11కేవీ లైన్‌కి ఎల్సీ తీసుకుని పనిచేస్తున్న సమయంలో, కొంతమంది కావాలనే 33కేవీ తీగలపై పచ్చికొమ్మలు వేయడంతో ఈ ప్రమాదం జరిగిందన్న ప్రచారం ఊపందుకుంది.ఈ విషయంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు గ్రామంలో విచారణ ప్రారంభించినట్టు సమాచారం

# శ్రీవాణి కుటుంబాన్ని ఆదుకుంటాం

## : పరకాల ఎమ్మెల్యే రేవూరి

### గురుకుల వసతి గృహంలో పరిశీలన

అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామ సరిహద్దులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న శ్రీవాణి కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.



గురువారం వసతి గృహాన్ని సందర్శించిన ఆయన, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల నుంచి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత శ్రీవాణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రేవూరి, ఆమె కుటుంబసభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జిల్లాలో సగటు వర్షపాతం 5 మి.మీ.

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నుంచి కొన్ని చోట్ల తేలికపాటి వర్షం కురిసింది. గురువారం 80.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. జిల్లా సగటు వర్షపాతం 5 మిల్లీమీటర్లుగా ఉంది. గంగారం మండలంలో అత్యధికంగా 19.4 మి.మీ, కొత్తగూడలో 6.6, గూడూరులో 6.4, డోర్నకల్‌లో 6.0 మి.మీ వర్షపాతం నమోదైంది. నెల్లికుదురు, చిన్నగూడూరు మండలాల్లో 2.2 మి.మీ. వర్షం పడింది. రైతులు వానలు కొనసాగాలని ఆశతో ఉన్నారు.

# రుద్రారంలో మెడికల్ క్యాంపు

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని రుద్రారం గ్రామంలో మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో వివిధ రోగాలకు సంబంధించిన 96 మంది రోగులకు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, రోగుల సంబంధిత టెస్టులు చెసి వారిని ఈహెచ్ఎంఐఎస్, ఓపిడి ఎంటర్ చేసి వారికి సంబంధించిన మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే వర్షాకాలం సీజన్లో పాటించాల్సిన సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో పంచాయతీ కార్యదర్శి సాయి చరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఫేక్ కాల్స్ పై జాగ్రత్తగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ సుష్మ



అక్షర దర్బార్, పరకాల: మున్సిపల్ పేరుతో సైబర్ నేరస్థులు ఫేక్ కాల్స్ చేసి వసూళ్లకు యత్నిస్తున్నట్లు సమాచారం ఉందని, ఈ తరహా మోసాలకు ఎవరూ బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే.సుష్మ సూచించారు. పురపాలక సంఘం నుంచి ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, ఇతర బకాయిల కోసం అధికారులే ప్రతికీ ఫోన్ చేయరని, ఈ విషయంలో అనుమానం ఉంటే పోలీసు లేదా మున్సిపల్ అధికారులను సంప్రదించాలన్నారు.

అక్షర దర్బార్ Voice of the people www aksharadarbar.com
గురువారం 03.07.2025


# ముదిరిన వర్గపోరు

- మీనాక్షి నటరాజన్ ను కలిసిన కొండా దంపతులు
- జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్ కు నివేదిక
- మంత్రిగా తాను తప్పు చేయలేదన్న మంత్రి సురేఖ
- వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన మురళి
- కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు
- వరంగల్ కాంగ్రెస్ లో చర్చనీయాంశమైన వరస ఘటనలు




**అక్షరదర్బార్, హైదరాబాద్:** ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో రాజుకున్న వర్గపోరు తాజాగా హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గురువారం హైదరాబాద్లో ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్తో సమావేశమయ్యారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**- ఎలాంటి తప్పు చేయలేదు... మంత్రి సురేఖ**

సమావేశం అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా తాను తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఫైళ్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చని అన్నారు. తమ కుమార్తె సుశ్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు సుశ్మితకు ఉందని మంత్రి ఆమెను సమర్థించారు.

**- ఎవరికీ భయపడను... మురళి**

తాను బీసీల ప్రతినిధిని, ప్రజల మద్దతు తనకే ఉంది.. నేను ఎవరికీ భయపడను, నాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు అని కొండా మురళి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, రేవంత్ రెడ్డి పదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



**- ఫిర్యాదుల పర్వం**

ఇటీవల కొండా మురళి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. దీంతో ఐదుగురు ఎమ్మెల్యేలు సహా పలువురు నేతలు టీపీసీసీకి, క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. అయితే కొండా మురళి కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చినప్పటికీ, ఆయనకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అయినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వచ్చిన నేతలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేయడంతో పాటు స్టేషన్ ఘణపురం, పరకాల ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డిపై కొండా మురళి పరోక్షంగా విమర్శలు చేశారు. వరంగల్ ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నట్లు కనపడుతుందని కూడా మురళి ఆరోపించారు. పరకాల నియోజకవర్గంలో తమ కుమార్తె సుశ్మితను పోటీకి దింపాలని కొండా దంపతులు భావిస్తుండటం, ఈ క్రమంలో పరకాల నుంచి తాను పోటీ చేస్తానని కొండా దంపతుల కుమార్తె సుస్మిత పేర్కొన్నట్లు వార్తలు వెలువడటం రాజకీయంగా కలకలం రేపింది. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మరింత పెరిగినట్లు కనపడుతోంది. అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా దంపతుల భేటీ చర్చనీయాంశంగా మారింది.

# రియల్ ఎస్టేట్ వెబ్ సైట్ ప్రారంభం



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ లోని కళ్యాణ ఫంక్షన్ హాలులో గురువారం క్రెడాయ్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ అమర్ లింగేశ్వర్ రావు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ కే శ్రీనివాస్ రెడ్డి, క్రెడాయి మెంబెర్ చొక్కారపు నరసయ్య, ఇతరులు రిబ్బన్ కట్ చేసి గోల్డెన్ ప్రాపర్టీ సొల్యూషన్స్ రియల్ ఎస్టేట్ వెబ్సైట్ ను ప్రారంభించారు. ఈ కంపెనీ సీఈవో ప్రహ్లాద్ సంకీర్త మాట్లాడుతూ ఈ ట్రైసిటీలో ప్లాట్స్ అపార్ట్మెంట్స్, విల్లాస్ ప్రజలకు మంచివి సులభంగా అందించడానికి బిల్డర్స్, కస్టమర్స్ కి మధ్య ఈ కంపెనీ మంచి రిలేషన్షిప్, ఫ్యూచర్ లో ఎలాంటి ప్రాబ్లమ్స్ రాకుండా ఉండడానికి పని చేస్తుందని చెప్పారు. క్రెడాయి చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ట్రైసిటీలో ఇలాంటి కంపెనీ రావడం చాలా శుభపరిణామమని, తాను బెంగళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాదులో ఇలాంటి కంపెనీలు చూశానని, ఇప్పుడు ఇక్కడ రావడం చాలా సంతోషమని అన్నారు. జనరల్ సెక్రెటరీ అమర్ లింగేశ్వర రావు ఈ సమయములో ఈ కంపెనీ ఇక్కడికి రావడం ఇటు బిల్డర్స్, కస్టమర్స్ కి మంచి నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. క్రెడాయి మెంబర్ నరసయ్య, ఇతర మెంబర్స్ ఈ కంపెనీ ఎలా పనిచేస్తుందనే విషయాలు తెలుసుకొని కంపెనీ సీఈఓ ప్రహ్లాద్ సంకీర్త్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# వర్షాకాలంలో గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్



అక్షర దర్బార్, మహబూబాబాద్ : వర్షాకాలంలో అనారోగ్య సమస్యల వల్ల గర్భిణుల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తప్పనిసరి అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ తెలిపారు.బుధవారం గూడూరు మండలంలోని బొద్దుగొండ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (సబ్ సెంటర్)ను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసవానికి సమీపించిన గర్భిణులను ముందే ఆసుపత్రుల్లో చేర్పి సకాలంలో వైద్యం అందించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు నిత్యం నిఘా వేసి, మాతృస్వస్థతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని ఆదేశించారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, అతిసారం నివారణకు తీసుకుంటున్న చర్యలు కూడా అధికార బృందం పరిశీలించింది. ఔషధాల నిల్వలు, సిబ్బంది పనితీరుపై పలు సూచనలు చేశారు. "ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి, గర్భిణుల వివరాలు రెగ్యులర్గా అప్డేట్ చేసి అత్యవసర సేవలు సిద్ధం చేయాలి" అని వివరించారు.తనిఖీ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి. రాజు, ఎంఎల్హెచ్పీ ప్రశాంత్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు

## జూలై 5 వరకు దరఖాస్తుల గడువు

అక్షర దర్బార్, మహబూబాబాద్: రాష్ట్ర మహిళ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరానికి గాను దివ్యాంగుల కోసం ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీ చేపట్టింది. రెట్రోఫిటెడ్ వాహనాలు, బ్యాటరీ వీల్చైర్లు, ట్రైసైకిళ్లు, ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, స్మార్ట్ ఫోన్లు వంటి ఉపకరణాలు అర్హులైన దివ్యాంగులకు అందించనున్నారు. ఆసక్తిగల వారు జూలై 5, 2025 లోపు https://tsobmms.cgg.gov.in/ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు 8978698912 లో సంప్రదించవచ్చని జిల్లా డబ్ల్యూ.డి.ఓ శిరీష తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ సేన నేతలు



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్:గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒద్దుల రాంరెడ్డి ఇటీవల ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందిన ఘటనపై కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహార్ గురువారం కుటుంబాన్ని పరామర్శించారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిలం స్వామి, జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, మినాల నరేష్, తరుణ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశోక్, సోషల్ మీడియా ఇంచార్జ్ దేవేందర్ పటేల్, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915